Let the mind manage the body
Que l'esprit gère le corps

Index Number: ..........................................................................

# NATIONAL CERTIFICATE OF EDUCATION

2023

## TELUGU (N630)

**TIME: 2 HOURS 15 MINUTES**

Candidates answer on the Question Paper.

---

**INSTRUCTIONS TO CANDIDATES**

1. Write your index number in the space provided above.
2. Write in dark blue or black ink.
3. Any rough working should be done in this booklet.
4. Answer **ALL** questions.
5. This document consists of **10** questions printed on **17** pages, numbered **2** to **18**.
6. The number of marks is given in brackets [ ] at the end of each question or part question.
7. The total of marks for this paper is **100**.

| For Examiners' use | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Question No. | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | Total | Signature |
| Examiner | | | | | | | | | | | | |
| Team Leader | | | | | | | | | | | | |
| CE/ACE | | | | | | | | | | | | |

© Mauritius Examinations Syndicate

Marks

## Question 1 (15 marks)

**సరియైన జవాబును సూచించే అక్షరం చుట్టూ గుండ్రం వేయండి.**

౧. ............................ సంజన ఆసుపత్రికి వెళ్తుంది.

(అ) ప్రస్తుతం (ఇ) రేపు

(ఆ) నిన్న (ఈ) పూర్వం

౨. పంతులుగారు రవి.......................... ఒక పుస్తకం ఇచ్చారు.

(అ) లో (ఇ) నించి

(ఆ) కి (ఈ) కంటె

౩. ఇప్పుడు ఆమె అన్నం .......................... .

(అ) తింటున్నది (ఇ) తింది

(ఆ) తింటుంది (ఈ) తినేది

౪. ఇది నా తోట. .................లో రంగురంగుల పూలు ఉన్నాయి.

(అ) వాటి (ఇ) వీటి

(ఆ) దాని (ఈ) దీని

౫. ..................... ఒంటరిగా దారిలో నడుస్తున్నావు.

(అ) అతను (ఇ) నీవు

(ఆ) ఆమె (ఈ) నేను

Marks

౬. రమణ కుటుంబంలో ............... పిల్లలు ఉన్నారు.

(అ) మూడు (ఇ) ముగ్గురు

(ఆ) మూడో (ఈ) మూడవది

౭. ఆమె అలమరలో ................. బట్టలు ఉన్నాయి.

(అ) కొంత (ఇ) ఎంత

(ఆ) చాలా (ఈ) కొంచెం

౮. మొన్న మీరు మా ఇంటికి ..................?

(అ) వచ్చారా (ఇ) వచ్చాడా

(ఆ) వచ్చావా (ఈ) వచ్చిందా

**౯. సరియైన వాక్యాన్ని ఎన్నుకోండి.**

(అ) అడవిలో చాలా జంతువులు ఉంది.

(ఆ) అడవిలో చాలా జంతువు ఉన్నాయి.

(ఇ) అడవిలో చాలా జంతువులు ఉన్నాయి.

(ఈ) అడవిలో జంతువు ఉన్నాయి.

Marks

**౧౦. ఇచ్చిన క్రియను సరియైన కాలంలో రాయండి.**

రేపు మేం మిఠాయిలు తయారు ............................ . (చేయు)

**౧౧. సరియైన విభక్తి ప్రత్యయంతో ఖాళీని పూరించండి.**

నేను పళ్ల............... గంపలో పెట్టాను.

**౧౨. కింది వాక్యాన్ని బహువచనంలో రాయండి.**

కుక్క గట్టిగా మొరుగుతున్నది.

........................................................................................................ .

**౧౩. ఇచ్చిన రెండు వాక్యాల్ని కలిపి ఒకే వాక్యంగా రాయండి.**

అబ్బాయి కిందపడ్డాడు. (అప్పుడు)

అతను ఏడ్వసాగాడు.

......................................................................................................... .

**౧౪. సంధి జోడించండి.**

సీత + అక్క = .........................

**౧౫. కింది వాక్యాన్ని వ్యతిరేకార్థకంలో రాయండి.**

చెట్టు మీద ఒక పక్షి ఉంది.

........................................................................................................ .

| |
|---|
| E |
| TL |
| CE |

Marks

**Question 2 (5 marks)**

**సరియైన జవాబును సూచించే అక్షరం చుట్టూ గుండ్రం వేయండి.**

౧. సరోజ వానలో నడవలేకపోతుంది. ఎందుకంటే ఆమె తన .................. మరచిపోయింది.

(అ) పుస్తకం (ఇ) కలం

(ఆ) గ్లాసు (ఈ) గొడుగు

౨. జామపండు చెడిపోయింది. దాన్ని ......................... .

(అ) తినాలి (ఇ) పారవేయాలి

(ఆ) వండాలి (ఈ) తాగాలి

౩. మేం ......................లోనించి డబ్బు తీయాలి.

(అ) ఆసుపత్రి (ఇ) అంగడి

(ఆ) బెంకు (ఈ) బడి

౪. “ఎన్ని గంటలయింది అని నాకు చెప్తారా? నా ...................... పని చేయటంలేదు.”

(అ) గడియారం (ఇ) పర్సు

(ఆ) సంచి (ఈ) కుర్చీ

౫. మా తాతగారికి జ్వరం వచ్చింది. డాక్టరును ......................... పిలవండి!

(అ) హఠాత్తుగా (ఇ) అరుదుగా

(ఆ) వేగంగా (ఈ) ఎన్నడూ

| |
|---|
| E |
| TL |
| CE |

Please turn over this page

Marks

## Question 3

**3(అ) కింది దాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి. [5 marks]**

**నా ఆప్త మిత్రుడు**

అతని పేరు తేజా. అతని వయస్సు పదనాలుగు సంవత్సరాలు. అతను నిజాయితీపరుడు. అందుకే అతను అంటే నాకు చాలా ఇష్టం. అతనికి వంట చేయటం అంటే చాలా ఇష్టం. నేను అతని ఇంటికి వెళ్తే అతను రుచికరమైన మిఠాయిలు తయారు చేస్తాడు. తొలి తరగతినించి అతను నాకు తెలుసు. అప్పటినించి మేమిద్దరం ఒకే తరగతిలో ఉన్నాం. మాకు కలసి బంతి ఆట ఆడటం అంటే చాలా ఇష్టం.

(౧) నా ఆప్త మిత్రుడి పేరేమిటి? [1]

______________________________

(౨) అతను అంటే నాకు ఎందుకు ఇష్టం? [1]

______________________________

(౩) అతనికి ఏమి చేయటం అంటే చాలా ఇష్టం? [1]

______________________________

(౪) ఏ తరగతినించి అతను నాకు తెలుసు? [1]

______________________________

(౫) మాకు కలసి ఏమి చేయటం అంటే ఇష్టం? [1]

______________________________

| |
|---|
| E |
| TL |
| CE |

Marks

**3(ఆ) కింది సంభాషణను చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి. [5 marks]**

సునీత: నమస్కారం శ్రీనూ! ఈ ఆదివారంనాడు నేను అంజన పదిహేనో జన్మదినోత్సవ విందుకు వెళ్తాను. రేపు నేను పట్టణానికి వెళ్తాను. అంజనకోసం ఒక మంచి బహుమతి కొంటాను. నాతో పట్టణానికి వస్తావా? నేను రేపు పొద్దున 11:00 గంటలకు బస్సు ఎక్కుతాను.

శ్రీను: నమస్కారం సునీతా! అవును, రేపు నేను నీతో తప్పకుండా వస్తాను. సమయం ఉంటే మనం సినిమా కూడా చూస్తాం. రేపు మేం బస్సు స్టాపు దగ్గర కలుస్తాం.

(౧) ఆదివారంనాడు సునీత ఎక్కడికి వెళ్తుంది? [1]

______________________________

(౨) సునీత పట్టణానికి ఎందుకు వెళ్తుంది? [1]

______________________________

(౩) సునీత పట్టణానికి ఎలా వెళ్తుంది? [1]

______________________________

(౪) సమయం ఉంటే సునీత ఇంకా శ్రీను ఏమి చేస్తారు? [1]

______________________________

(౫) 11:00 గంటలకు సునీత ఇంకా శ్రీను ఎక్కడ కలుస్తారు? [1]

______________________________

| E |
|---|
| TL |
| CE |



Please turn over this page

Marks

**Question 4 (5 marks)**

**ఇచ్చిన పదాలను సరియైన రూపంలో పెట్టి ఖాళీలను పూరించండి.**

పూర్వం ఒక అడవిలో ఒక నక్క **<u>ఉండేది</u>** (ఉండు). ఒక రోజు ......................కి (అది) బాగా ఆకలి వేసింది. ఆహారంకోసం అడవిలో ...................... (తిరుగు) మొదలుపెట్టింది. కాని ఏమీ దొరకలేదు. హఠాత్తుగా చెట్టు మీద అది ఒక కోకిలను చూసింది. "కోకిలమ్మా, నాకు చాలా ఆకలిగా ఉంది. ...................... (తిను) ఏమీ దొరకలేదు. నా ఆకలి బాధను మరచిపోటానికి నీ ...................... (పాడు) వినాలని ఉంది. ......................కోసం (నేను) పాడతావా?" అని నక్క కోకిలను అడిగింది. నక్కను చూసి కోకిలకు జాలి వేసింది. అది మధురంగా పాడసాగింది.

| |
|---|
| E |
| TL |
| CE |

Marks

**Question 5 (5 marks)**

**కింది పేరాలో <u>ఐదు</u> తప్పులు ఉన్నాయి. వాటిని కనుక్కొని సరిగ్గా రాయండి.**

ఉగాది తెలుగువాళ్ల సంవత్సరాది. ఆ రోజు తెలుగువాళ్లు పెందలకడనే **<u>లేచారు</u>**.

**<u>లేస్తారు</u>**

---

వాళ్లు తలంటు స్నానం చేసి <u>కోత</u> బట్టలు వేసుకుంటారు. అమ్మాయిలు <u>ఇల్లు</u> ముందు

---

రంగురంగుల ముగ్గులు వేస్తారు. అబ్బాయిలు తలుపులకు తోరణాలు <u>కడతాం</u>. ఆ రోజు

---

వాళ్లు <u>ఆరో</u> రుచుల ఉగాది పచ్చడి తయారు చేస్తారు. వాళ్లు <u>మందిరం</u>కి వెళ్లి పూజ చేస్తారు.

---

వాళ్లు అందరికి ఉగాది శుభాకాంక్షలు చెప్పుకుంటారు.

E

TL

CE

Marks

**Question 6A (5 marks)**

**ఇచ్చిన పదాలతో ఖాళీలను పూరించండి.**

| | | | |
|---|---|---|---|
| | **వేడిగా** | **మిత్రురాలు** | **బడి** |
| **సిగ్గుపడ్డాడు** | **మంచం** | ~~**పంతులమ్మ**~~ | **ఆడతాను** |

కేశవ రోజు బడికి ఆలస్యంగా వస్తాడు. అతని **<u>పంతులమ్మ</u>** కోపంగా ఉంది. కేశవ ........................ . తాను ఆలస్యంగా ఎందుకు వస్తాడో అతను ఒక రోజు తన ........................ పల్లవికి చెప్పాడు.

"నేను ఆరు గంటలకు లేస్తాను. ఇంకా కొంత సేపు ........................లోనే ఉంటాను. నేను నా సంచి సర్దుకుంటాను. కొన్ని సార్లు నా కలం, నా మట్టపలక కనిపించకపోతే నేను వాటిని వెతకాలి. కొన్ని సార్లు పాలు చాలా ........................ ఉంటాయి. కాబట్టి పాలు తాగటానికి ఇంకా కొంత సేపు వేచి ఉండాలి. బడికి వస్తుండగా నేను కుక్కపిల్లలను చూస్తే వాటితో కొంత సమయం ........................ . చివరికి నేను 08:30 గంటలకు బడి చేరుకుంటాను" అన్నాడు కేశవ.

| E |
|---|
| TL |
| CE |

**Question 6B (5 marks)**

**ఇప్పుడు మీరు సొంతంగా సరియైన పదాలను ఎన్నుకొని ఖాళీలను పూరించండి.**

పల్లవి కేశవకు సహాయం చేయాలనుకుంది.

"నీవు ఎక్కువ ........................ వ్యర్థం చేస్తావు. నీవు నీ అలవాట్లను మార్చుకోవాలి.

- నీవు పెందలకడనే నిద్రపోతే పెందలకడనే ........................ .
- రాత్రి నిద్రపోయే ముందు ........................ సంచి సర్దుకో!

Marks

- మీ అమ్మకు పెందలకడనే నీ పాలు తయారు చేయమని చెప్పు!
- .......................... నీవు బడికి వెళ్లే ముందు కుక్కపిల్లలతో ఆడకు! సాయంత్రం బడినించి ఇంటికి తిరిగి వస్తుండగా వాటితో ఆడుకో!

నా .......................... వింటే నీవు వేళకు బడి చేరుకుంటావు. అలా పంతులమ్మకు కూడా సంతోషం కలుగుతుంది" అంది పల్లవి.

| E |
| --- |
| TL |
| CE |



Please turn over this page

Marks

**Question 7 (10 marks)**

**మీ మిత్రుడు మీతో కోపంగా ఉన్నాడు/ మీ మిత్రురాలు మీతో కోపంగా ఉంది. అతను/ఆమె మీతో మాట్లాడటంలేదు. అతనికి/ ఆమెకు 50-60 పదాల్లో ఒక ఉత్తరం రాయండి.**

మీ ఉత్తరంలో ఈ కింది వివరాలు తప్పకుండా ఉండాలి.

- మీ మిత్రుడు/మిత్రురాలు ఎందుకు కోపంగా ఉన్నాడు/ఉంది?
- అతను/ఆమె మీతో మాట్లాడటంలేదు. మీకు ఏం అనిపిస్తున్నది?
- మీరు చేసిన తప్పుకు క్షమాపణ అడుగు
- మీరిద్దరూ మళ్లీ మాట్లాడటానికి మీరు ఏం చేస్తారు?

ప్రియమైన ..............................,

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

ఇట్లు,

నీ మిత్రుడు/మిత్రురాలు

....................

| E |
|---|
| TL |
| CE |

Marks

**Question 8 (15 marks)**

**కింది పాఠాన్ని శ్రద్ధగా చదవండి.**

1 దేవసేనా మద్ర దేశపు రాజకుమార్తె. మద్ర దేశంలో ఒక సమస్య ఉండేది. చాలా సంవత్సరాలుగా అక్కడ వాన కురియలేదు. నదులు, చెరువులు ఎండిపోయాయి.

2 దానివల్ల జనులకు తినటానికి తిండి, తాగటానికి నీళ్లు లేవు. చెట్లు, జంతువులు చనిపోతున్నాయి. దేవసేనా తండ్రి మద్ర దేశపు రాజు. ఆయన తన మంత్రులతో* కలసి ఈ సమస్యకు తగిన ఉపాయంకోసం వెతకటానికి కష్టపడి పని చేశారు. దేవసేనాకు ఆ చర్చలన్నీ వినటం అంటే చాలా ఇష్టం. కాబట్టి ఆమె తన నాన్నగారితో కూర్చొని ఆ చర్చలు వినేది. ఆమె కూడా ఒక ఉపాయంకోసం ఆలోచించసాగింది. ఆమె ప్రజల బాధలను చూడలేకపోయింది.

3 దేవసేనా తన ఆలోచనలను తన నాన్నగారికి చెప్పటానికి వెళ్లింది. కాని దేవసేనా చాలా చిన్నది అని అనుకుని రాజుగారు ఆమె మాటలను వినలేదు. కాబట్టి దేవసేనా తన అమ్మ దగ్గరికి వెళ్లింది. అమ్మకు తన ఉపాయం గురించి చెప్పింది. ఆవిడ రాజుగారితో మాట్లాడుతానని మాట ఇచ్చింది.

4 చివరికి రాజుగారు దేవసేనా మాటలను వినటానికి ఒప్పుకున్నారు. కాబట్టి దేవసేనా తన ఉపాయం గురించి రాజుగారికి, ఆయన మంత్రులకు చెప్పింది. వచ్చే సారి వాన కురిసేటప్పుడు ప్రజలు ఆ వాన నీళ్లను పోగుచేయాలి అని చెప్పింది. దానికి వాళ్లు ఒక జలాశయం కూడా నిర్మించాలి అని ఆమె సలహా ఇచ్చింది.

5 దేవసేనా ఉపాయం గురించి విని రాజుగారూ మంత్రులూ చాలా సంతోషపడ్డారు. మద్ర దేశపు యువకులు కూడా దేవసేనాకు సహాయం చేశారు. అందరూ కలసి ఒక పెద్ద జలాశయం నిర్మించారు.

Please turn over this page

Marks

6 కొంత కాలం తర్వాత వాన జోరుగా కురిసింది. అప్పుడు వాన నీళ్లంతా ఆ జలాశయంలోకి వెళ్లాయి. చివరికి జనులకు, జంతువులకు ఇంకా చెట్లకు తగినంత నీళ్లు లభించాయి. దేవసేనావల్ల మద్ర దేశంలోనున్న నీటి సమస్యకు తగిన ఉపాయం లభించింది.

*మంత్రులు – Ministers

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**పేరా 1:**

(అ) మద్ర దేశంలో ఉన్న సమస్య ఏమిటి? **[1 mark]**

.............................................................................................................

.............................................................................................................

**పేరా 2:**

(ఆ) ఆ సమస్యవల్ల ఏమేమి జరిగాయి? రెండు జవాబులు రాయండి. **[2 marks]**

౧. .........................................................................................................

౨. .........................................................................................................

(ఇ) రాజుగారు ఒక ఉపాయంకోసం వెతుకుతున్నారని ఎలా చెప్పవచ్చు? **[1 mark]**

.............................................................................................................

.............................................................................................................

(ఈ) దేవసేనాకు ఏమి చేయటం అంటే చాలా ఇష్టం? **[1 mark]**

.............................................................................................................

.............................................................................................................

Marks

(ఉ) దేవసేనా దయగలది అని ఎలా చెప్పవచ్చు? **[1 mark]**

........................................................................................................

........................................................................................................

**పేరా 3:**

(ఊ) రాజుగారు దేవసేనా మాటలను ఎందుకు వినలేదు? **[1mark]**

........................................................................................................

........................................................................................................

(ఎ) దేవసేనా అమ్మ ఆమెకు ఏమని మాట ఇచ్చింది? **[1 mark]**

........................................................................................................

........................................................................................................

**పేరా 4:**

(ఏ) నీళ్లు పోగుచేయటానికి దేవసేనా చెప్పిన ఉపాయం ఏమిటి? **[1 mark]**

........................................................................................................

........................................................................................................

**పేరా 5:**

(ఐ) దేవసేనా ఉపాయం గురించి విని రాజుగారూ మంత్రులూ ఎలా భావించారు? **[1 mark]**

........................................................................................................

........................................................................................................



Please turn over this page

Marks

(ఒ) ఆ పని చేయటానికి దేవసేనాకు ఎవరు సహాయం చేశారు? **[1 mark]**

..................................................................................................................

..................................................................................................................

**పేరా 6:**

(ఓ) చివరికి మద్ర దేశంలో ఏ మార్పు వచ్చింది? **[1 mark]**

..................................................................................................................

..................................................................................................................

**(ఔ) ఈ కథ ఆధారంగా కింది పదాలకు అర్థాలను వివరించి రాయండి.** **[3 marks]**

(౧) ఒప్పుకొన్నారు (పేరా 4) - ..............................................................

(౨) జలాశయం (పేరా 4) - ..............................................................

(౩) జోరుగా (పేరా 6) - ..............................................................

| E |
|---|
| TL |
| CE |

Marks

## Question 9

**(అ) ఇచ్చిన పదాలను తెలుగులోకి అనువదించండి. (5 marks)**

1. to run - ………………………
2. garden - ………………………
3. elephant - ………………………
4. fear - ………………………
5. now - ………………………

E
TL
CE

**(ఆ) తెలుగులోకి అనువదించండి. (5 marks)**

Mr Vemana is a good teacher. He comes on time in the classroom. Pupils listen to him attentively. They do all their homework. They all pass their examinations.

…………………………………………………………………………………………………

…………………………………………………………………………………………………

…………………………………………………………………………………………………

…………………………………………………………………………………………………

…………………………………………………………………………………………………

E
TL
CE



Please turn over this page

Marks

**Question 10 (15 marks)**

**ఒక దాని గురించి దాదాపు 130 -150 పదాల్లో ఒక వ్యాసం రాయండి.**

(అ) సాయంత్రం ఇంటికి తిరిగి వెళ్లటానికి బడి గంట మోగినప్పుడు మీ బడి వాతావరణాన్ని వివరించండి.

(మీరు ఏమేమి చూస్తారు? ఏమి వింటారు? పిల్లలు ఎలా ప్రవర్తిస్తారు? వాతావరణం ఎలా ఉంటుంది?)

**లేదా**

**(ఆ) ఇచ్చిన వాక్యాన్ని ఉపయోగించి ఒక కథ రాయండి.**

"నాకు ఇటువంటి బహుమతి లభిస్తుందని నేను ఎప్పుడూ కూడా అనుకోలేదు......."

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

Marks

E

TL

CE

**BLANK PAGE**